మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శుక్రవారం 31 మే 2024 పేజీలు 8



లక్ష్మిపల్లిలో శ్రీధర్‌రెడ్డి హత్య దృశ్యం (ఫైల్)



గంట్రావుపల్లిలో హతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న కెటిఆర్ (ఫైల్)




మంత్రి జూపల్లి

# రాజకీయ దుమారం

**నా**గర్‌కర్నూల్ జిల్లాలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న దాడులు ప్రతిదాడులు, హత్యలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. హత్యలకు కారణాలు ఏవైనా రాజకీయ రంగు పులుముకుని ప్రశాంతమైన పల్లెల్లో చిచ్చురేపుతున్నాయి. ప్రధానంగా నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాలలో చోటు చేసుకుంటున్న ఘర్షణలు, హత్యలు, హత్యాయత్నాలు వాటిపై తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ నిజాలను వెల్లడించడంలో పోలీసులు వైఫల్యం, ఆయాపార్టీల నేతల అనుచరగణం సోషల్ మీడియా వేదికగా రెచ్చిపోతూ చేసుకుంటున్న వ్యక్తి గత దాడులు ప్రజల్లో గందరగోళాన్ని సృష్టిస్తుండటమేగాక ఉద్రిక్తలకు ఆజ్యంపోస్తున్నాయి, కార్యకర్తలను కట్టడి చేయడంలో నేతలు,తప్పుడు ప్రచారాలు వ్యక్తిగత దూషణలతో ఉద్రిక్తలు కల్పించే వారిని కట్టడి చేయడంలో పోలీసులు విఫలమవుతున్నారన్న వాదనకూడా వినిపిస్తున్నది. గత పదిసంవత్సరాలలో గత ప్రభుత్వంలో వేదింపులు, అక్రమ కేసులు, అణచివేతలకు గురైన కాంగ్రెస్, ఇతర విపక్షాల కార్యకర్తల్లో రగులుతున్న ఆగ్రహ నిప్పు కణికకు వరస సంఘటనలు ఆజ్యంపోస్తుండగా అదికార దర్పం ప్రదర్శించిన గత పాలకుల అనుచరవర్గం తమ పట్టు నిలుపుకునేందుకు చేస్తున్న ఆరాటం వెరసి కాంగ్రెస్ బిఆర్ఎస్ కార్యకర్తలు రెచ్చిపోయేలా పరిస్థితులు ఉసిగొల్పుతున్నాయని పలువురు భావిస్తున్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దకొత్తపల్లి ఇతర గ్రామాల్లో కూడా జరిగిన దాడుల్లో కాంగ్రెస్ నేతలపై ఆరోపణలు వచ్చాయి.

*– నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్*

- హత్యల వెనక జూపల్లి హస్తం: బిఆర్ఎస్
- బిఆర్ఎస్‌వి శవరాజకీయాలు: జూపల్లి
- సోషల్‌మీడియాపోస్టింగ్‌లతో గందరగోళం
- రాజకీయ ఉద్రిక్తలకు ఆజ్యం
- పోలీసుల స్పందన అంతంతమాత్రమే



అచ్చంపేటలో బిఆర్ఎస్ కౌన్సిలర్ ఇంటిపై దాడి (ఫైల్)

**బిఆర్ఎస్ దూకుడు..** అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరగుతున్న ఘర్షణలకు సంబందించి మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే పై వస్తున్న ఆరోపణలు అందుకు సంబందించిన కేసుల్లో నిజానిజాలు, తీసుకున్న చర్యల గురించి ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేందుకు ప్రచార మాద్యమాలను సరిగ్గా పోలిసులు వినియోగించుకోకపోవడంతో ప్రజల్లో అనుమానాలు నివృత్తి కాకపోవడం దాన్ని ఆసరా చేసుకుని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రిపై ఆరోపణలు చేసే

మిగతా 2లో

అచ్చంపేటలో గాయపడ్డ కాంగ్రెస్‌కార్యకర్తలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ (ఫైల్)



## రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిరాడంబరంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్






**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిరాడంబరంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. గురువారం ఐడిఓసిలోని సమావేశపు మందిరంలో ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిరాడంబరంగా నిర్వహించుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు పాల్గొనే కార్యక్రమాల్లో ఎలాంటి రాజకీయ ప్రసంగాలు లేకుండా తమ తమ కార్యాలయాల వద్ద నిర్వహించుకోవాలని తెలిపారు. జిల్లాలోని అన్ని కార్యాలయాలలో ఉదయం 8:30 గంటల వరకు పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించుకుని, జిల్లా అధికారులు అందరూ ఉదయం 9:00 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులను స్మరించుకోవడం, గౌరవించుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డీవో రామచందర్ లతో పాటి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో జూన్ 4వ తేదీన నిర్వహించనున్న మహబూబ్‌నగర్ లోకసభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి,జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ జి.రవి నాయక్, ఎస్.పి.హర్షవర్ధన్‌తో కలిసి గురువారం పరిశీలించారు. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల లెక్కింపు కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూంల ఏర్పాట్లు కళాశాలలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఎన్నికల లెక్కింపు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ కోసం ఏర్పాటు చేసే గదులను పరిశీలించి,

మిగతా 2లో



## గడువులోగా అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి కావాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్

**చిన్నంబావి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో ప్రారంభించిన కార్యక్రమాన్ని ఇచ్చిన గడువులోగా అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ ఆదేశించారు. గురువారం చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ ప్రభుత్వ పాఠశాలలను క్షేత్ర స్థాయిలో ఆకస్మికంగా సందర్శించారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా గుర్తించి జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి నాణ్యతతో నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని

మిగతా 2లో



సూర్య
www.suryaa.com
శుక్రవారం
31 మే 2024

## కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

(మొదటిపేజీ తరువాయి)

పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలిస్తూ, పలు సూచనలు చేశారు. లెక్కింపు టేబుళ్ల కూర్పు, అధికారులు, అభ్యర్థులు, ఏజెంట్ల ప్రవేశం, ఇవిఎంల కదలికలపై సూచనలు ఇచ్చారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. సీసీ కెమెరాలు, లైటింగ్, బ్యారికేడ్లు, పార్కింగ్ ఏర్పాట్లు పై సూచనలు చేశారు. అకాడమీ భవనం లో ఏర్పాటు చేయనున్న మీడియా సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు చేపట్టిన చర్యలు పరిశీలించారు. జనరేటర్ సదుపాయం ఉండాలని, లెక్కింపు ప్రక్రియ, భద్రతా చర్యల గురించి ఎస్.పి.తో కలిసి చర్చించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,అదనపు ఎస్.పి.రాములు,డి.ఎస్.పి.రమణా రావు,ఆర్.డి.ఓ.నవీన్,పి.ఆర్. ఈ.ఈ.నరేందర్ రెడ్డి,డి.పి.ఆర్. ఓ శ్రీనివాస్, ఉన్నారు.

## గడువులోగా అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి కావాలి

(మొదటిపేజీ తరువాయి)



అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఆయా స్కూళ్లలో మరమ్మతు పనులు పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలన్నారు. స్కూళ్లలో నీటి సరఫరా, విద్యుత్ పరికరాల ఏర్పాటు, మరుగుదోడ్ల మరమ్మతు, నీటి సదుపాయం, పాఠశాలల ఆవరణలో మరమ్మతు తదితర పనులపై మండల పరిధిలో ఎన్ని స్కూళ్లలో పనులు మొదలు పెట్టారు. ఎన్ని పూర్తి అయ్యాయో అని చర్చించారు. పనులు నాణ్యతతో చేయించాలని, ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనులు గడువులోగా పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతి రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య,చిన్నంబావి తహసిల్దార్ ఇక్బల్ ,డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, ఏ ఈ తేజ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుమీదనే మట్టి తవ్వి వేస్తే ప్రమాదాలు జరుగవా

### - ప్రమాద సూచికలు ఏర్పాటు చేయని నిర్వాహకులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట నుండి మహబూబ్నగర్ కు వెళ్ళే ప్రధాన రహదారిపై జేసీబీతో కాలువ తీసే నిర్వాహకులు బాధ్యతారహితంగా వ్యవహారిస్తూ మట్టిని తీసి రోడ్డుపై వేస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నారు.రోడ్డుపై వెల్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందుల్లో వెళుతున్న సందర్భాలు చాలా ఉన్నాయి.రాత్రి సమయంలో వాహన దారులు మరింత ఇబ్బందులు పడుతున్నారు.తెలియని వాహనాలు ఎదురెదురుగా వస్తున్న సమయంలో మట్టిని చూడని వారు కాలువలో పడి ప్రమాదం సంభవించే అవకాశాలు ఎక్కువవుతున్నాయి.గత పది పదిహేను రోజుల పాటు ఈ కాలువ పనులు జరుగుతున్నాయి ఆ కాలువ పనులు చేస్తూ రోడ్డు మీద మట్టి ఉండడం వల్ల మూడు నాలుగు సార్లు ప్రమాదాలు జరిగినాయి.మట్టిని తవ్వే వారికి జరిమానాలు విధించినా మారకుండా ప్రమాద సూచికలు బోర్డు ఏర్పాటు చేయడం లేదు అని వాహనదారులు ఆందోళనకు గురి అవుతున్నామని అంటున్నారు.సంబంధించిన అధికారులు కాలువ పనులు చేసే నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా అని వాహనదారులు అంటున్నారు.

# రాజకీయ దుమారం

(మొదటిపేజీ తరువాయి)



లక్ష్మిపల్లిలో బిఆర్ఎస్‌నేతల ర్యాలి (ఫైల్)




కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యేపై కాంగ్రెస్ పోస్టింగ్

అవకాశాలు కల్పించినట్లు అవుతుందన్న బావన సైతం కల్గుతుంది. సంఘటన పరిశీలన, నేతల ఆరోపణలు కొద్దిసేపు ప్రక్కకు పెట్టి ఆలోచిస్తే గతేడాది డిసెంబర్‌లో కొల్లాపూర్ నియోజకవర్గం గంట్రావుపల్లిలో మాజీ సైనికుడి హత్య జరిగిన వెంటనే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ వచ్చి భాదిత కుటుంబాన్ని పరామర్శించి మంత్రి జూపల్లి హస్తం ఉందంటూ ఆరోపించారు. కేసు దర్యాప్తుజరిపిన పోలిసులు భూతగాదాలేనని నిర్ధారించి అరెస్టు చేశారు. నెలలు గడుస్తున్న పోలిసులు ఆవిషయాన్ని ప్రజల్లోకి సమర్ధవంతంగా తీసుకుపోలేకపోయారు. పోలిసులు, కాంగ్రెస్ నేతలు ఈ ఆరోపణలను తిప్పి కొట్టడంలోగానీ, కేసు పూర్వాపరాలుగానీ ప్రజలకు చెప్పడంలో విఫలమయ్యారు. చిన్నంబావి మండలం లక్ష్మిపల్లిలో బిఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డి హత్య జరిగిన గంటల్లోనే కెటిఆర్ ఇతర బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు, ఎంపి అభ్యర్ధి అక్కడికి రాకముందే ఇది రాజకీయ హత్య అని జూపల్లి హస్తం ఉందంటూ డిజిపికి ట్విట్టర్ ద్వారా ఫిర్యాదు చేయడం ఎక్కడిక్కడ వివిధ ప్రచార మాద్యామాల ద్వారా సమర్ధవంతంగా ప్రజల్లోకి తీసుకు పోగలిగారు.

**మంత్రిపై ఆరోపణలతో..** మంత్రిజూపల్లిపై రెండు రాజకీయ హత్యా ఆరోపణలు వచ్చిన తర్వాత గంట్రావుపల్లిలో జరిగిన హత్యకు రాజకీయాలతో సంబంధం లేదంటూ నాగర్‌కర్నూల్ ఎస్పీ తాపీగా ఓ ప్రెస్‌నోట్ విడుదల చేశారు. ఇదికేవలం భూతగాదాల వల్లే జరిగిన హత్యగా పేర్కొంటూ నిందితులను సైతం అరెస్టు చేసినట్లు ప్రెస్‌నోట్‌ద్వారా వెల్లడించారు.మంత్రి జూపల్లి పై బిఆర్ఎస్ దాడి ముమ్మరం అయిన తర్వాతగాని అధికార పక్షనేతలు మేల్కొని ఎస్పీ చేతస్టేట్‌మెంట్ ఇప్పించలేకపోయారని ఇది అధికారపార్టీ అసమర్ధతనే అంటున్నారు. ఇక అచ్చంపేటలో బిఆర్ఎస్ కౌన్సిలర్ ఇంటిపై కాంగ్రెస్‌కు చెందిన వారు కర్రలతో బహిరంగంగా దాడులు నిర్వహించి బీభత్సం సృష్టించారు. దానిపై కేసు నమోదు చేశారా లేదా చేస్తేఎం కేసు అన్న విషయాన్ని పోలిసులు బహిర్గతపర్చలేదు. ప్రతీకారంగా బిఆర్ఎస్ కౌన్సిలర్ భర్త కాంగ్రెస్ కార్యకర్తలపై వేట కొడవలతో దాడిచేసి హత్యాయత్నం చేసారు. దీనిపై పోలిసులు స్పందన ఏంటన్నది కూడా బహిర్గతం చేయలేదు. జరిగిన సంఘటన ఏదైనా కారణాలు ఏవైనా వారు చెప్పె దాంట్లో నిజానిజాలు మాట ఎలా ఉన్న అంశాన్ని ప్రజల్లోకి తీసుకుపోవడంలో బిఆర్ఎస్ పార్టీ సక్సెస్ అవుతుండగా కాంగ్రెస్ నేతలు గెలిచాం ఇంకేం అన్నట్లు నిమ్మలంగా ఉన్నారన్న భావన సర్వత్రా వ్యక్త మవుతున్నది.

**ఉద్రిక్తతలకు సోషల్‌వార్ ఆజ్యం..** కొల్లాపూర్ నియోజకవర్గంలో జరగుతున్న హాట్‌హాట్ సంఘటనలకు సంబందించి ప్రదానంగా హత్యలు, దాడులకు సంబందించి ప్రదాన రాజకీయపార్టీల అనుచరులు, సోషల్ మీడియా ప్రతినిధులు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటూ రచ్చ, రచ్చ చేసుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే మాస్టర్ ప్లాన్ అంటూ కాంగ్రెస్ మద్ధతుదారులు ఒక పోస్టర్‌ను వాట్సప్ గ్రూపుల్లో వైరల్ చేశారు. దీనికి ప్రతిగా మాజీ ఎమ్మెల్యే వర్గం మంత్రి జూపల్లిని టార్గెట్ చేస్తూ దూషణలతో శ్రీదర్‌రెడ్డి హత్యకేసును సిబిఐకి అప్పుజెప్పాలని డిమాండ్ చేయడమే గాక జూపల్లిపై కొన్ని ఆరోపణలతో ప్రతి పోస్టింగులు వచ్చాయి. కేసును నిస్పక్షపాతంగా విచారణ జరపాల్సిన పోలిసులు ఇలాంటి పోస్టింగుల వల్ల ఉద్రిక్తలు పెరుగుతున్నాయన్న కనీస ఆలోచన లేకుండా వదిలి వేయడం వల్ల ఇరువర్గాలలో ఆవేశాలు పెరిగి మరికొన్ని ఘర్షణలకు దారి తీసే ప్రమాదాం ఉందన్న భావన సర్వత్రా వ్యక్తమవుతుంది. ఇలాంటి పోస్టింగుల వల్ల పోలిసులు సైతం నిస్పక్షపాతంగా దర్యాప్తు చేసే వాతావరణానికి విఘాతం కలిగే అవకాశాలు ఉన్నాయంటున్నారు. దర్యాప్తులో తేడాలుంటే సాక్ష్యాదారాలతో ఫిర్యాదులు చేసేందుకు వ్యవస్తలున్నాయి. అలాకాకుండా రెచ్చగొట్టి విభేదాలకు ఆజ్యం పోసేతీరులో వ్యవహరిస్తున్న తమకార్యకర్తలను అదుపులో ఉంచుకోవాల్సినభాద్యత నేతలపై కూడా ఉందంటున్నారు.

## ఆర్యవైశ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది : ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం అచ్చంపేట మండల పరిధిలో గల శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రం వద్ద తెలంగాణ రాష్ట్ర ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నాగర్ కర్నూల్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతనంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేసి దానికి ఒక మహిళ నేత శ్రీమతి కాల్వ సుజాత గుప్తను చైర్మన్గా నియమించారని అన్నారు. రాష్ట్రంలో మరియు అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న ఆర్యవైశు ్యలందరికీ కూడా ఎల్లవేళలా అన్ని విధాలా మీకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల చర్చలు వాయిదా వేయడం పద్ధతి కాదు

### - రాష్ట్ర ఐఎఫ్టియు కార్యదర్శి కే సూర్యం



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** ఈనెల 27న ఐదో దప బీడీ కార్మికుల చర్చలు జరగవలసి ఉండగా బీడీ ఫ్యాక్టరీ యజమాని సోహేల్ సేటు అందుబాటులో లేడు అని బీడీ కార్మికుల చర్చలు వాయిదా వేయడం సరైన పద్ధతి కాదని ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి కే సూర్యం అన్నారు గురువారం మండల పరిధిలోని ఉంద్యాల గ్రామములోని మోటార్ మార్క్ బీడీ ఫ్యాక్టరీలో గేటు మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీటింగ్ లో ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి కే సూర్యం పాల్గొని మాట్లాడుతూ బీడీ కార్మికుల బీడీ కూలి పెంపుదల చర్చలు నాలుగు దఫాలుగా చర్చలు జరిగిన ఏమాత్రం పురోగతి లేకుండా పోయింది ఐదో దఫా చర్చలు మే 27న జరగాల్సి ఉండగా సోహెల్ సెట్ అందుబాటులో లేడని అకస్మాత్తుగా చర్చలు వాయిదా వేశారు. ఇది సరైన పద్ధతి కాదు కార్మికుల పట్ల యజమానుల మొండివైఖరికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. నాలుగు దఫాలుగా జరిగిన చర్చలలో గత రెండు సార్లు చర్చలలో నిజాంబాద్ ను బేస్ చేసుకొని పది రూపాయల తేడాతో కూలి పెంపుదల నిర్ణయించడం జరిగింది. ఇప్పుడు కూడా అదే పద్ధతిలో కూలీ పెంచాలని మాట్లాడాము కానీ యజమానులు మొండిగా వ్యవహరిస్తూ ఉన్న కూలి పై అనగా 207 రూపాయలపై 20 రూపాయలు మాత్రమే పెంచుతామని చెప్పారు అంటే 227 రూ లు దీనిలో పీఎఫ్ యాజమాని వాట 4 రూపాయిలు కలిపే దీనికి మనము ఒప్పుకోలేదు చర్చల సారాంశాన్ని కార్మికులకు వివరించగా మోటార్ మార్క్ బీడీ కార్మికులు యూనియన్స్ ఏ పోరాటానికి పిలుపిచ్చిన మేము సిద్ధముగా మీ వెంటే ఉంటామని ముక్త కంఠంతో మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు మహబూబ్నగర్ జిల్లా నాయకులు కోళ్ళ వెంకటన్న, సీ వెంకటేశ్ గౌడ్, వనపర్తి జిల్లా నాయకులు సామెల్ మరియు బీడి కార్మికులు లాజర్, మైను, బాల కిస్టన్న, లక్ష్మాన్న, కోట్ల శ్రీను, సరోజ, మనెమ్మ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్క్రీనింగ్ క్యాంపులో ఆఫ్లైన్ రికార్డు చేయాలి

## - డిఎంహెచ్వో డాక్టర్ శశికళ



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్క్రీనింగ్ క్యాంపులో ఆఫ్లైన్ రికార్డు చేయాలని డిఎంహెచ్వో డాక్టర్ శశికళ అన్నారు. జోగులంబ గద్వాల జిల్లా కొత్త డిఎంహెచ్ఓ కార్యాలయంలో ఎన్సీడీ సూపర్వైజర్లకు జిల్లాలో ప్రారంభమైన ఏఎన్ఎం స్క్రీనింగ్ నిర్వహిస్తున్న సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎన్సిడి సూపర్వైజర్లకు సమావేశం ఏర్పాటు చేసి సూచనలు సలహాలు ఇచ్చారు. స్క్రీనింగ్ నందు అన్ని విషయాలు అడిగి తెలుసుకుని ఇచ్చిన టార్గెట్ మాత్రమే పూర్తి చేసి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని తెలిపారు. ప్రతి రోజు జిల్లాకు రిపోర్ట్ పంపాలని, మొదట ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ క్రియేట్ చేసిన తర్వాతనే స్క్రీనింగ్ నిర్వహించాలని తెలిపారు. ఈ స్క్రీనింగ్ క్వాలిటీగా చేయాలని అబ్బా కార్డు జనరేషన్ చేసి ఎన్సీడీ పోర్టల్లో లింక్ చేయాలని తెలిపారు. బీపీ షుగర్ ఉన్న వారందరికీ కూడా పోర్టల్లో అబా కార్డ్స్ క్రియేట్ చేయాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశానికి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సిద్ధప్ప, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి రాజు, డిస్టిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్, డిడిఎం రామాంజనేయులు, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# పోలీసు వాహనాలను కండిషన్లో ఉంచుకోవాలి

## - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ గురువారం రోజు జిల్లా పోలిసు హెడ్ క్వార్టర్స్ లోని పరేడ్ గ్రౌండ్లో పోలీస్ వాహనాలను పరిశీలించి వాహనాల మెయింటెనెన్స్ గురించి అడిగి తెలుసుకొని వాహనాలు ప్రతిరోజు శుభ్రపరస్తు కండిషన్ లో ఉంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులకు వాహనాల ప్రాధాన్యత ఎంతో అవసరం ఉంటుందని పోలీస్ వాహనాలను ఏప్పుడు అందుబాటులో, కండిషన్లో ఉంచుకోవాలని సూచించారు. వాహనాలకు ఏలాంటి రిపేరు ఉన్న వెంటనే చేయించాలని ఏంటీఓ శివ శంకర్ కి సూచించారు. అలాగే ప్రతిరోజు వాహనాలను ఓటర్ సర్వీసింగ్ చేస్తూ శుభ్రపరుస్తూ సమయానుకూలం గా ఆయిల్ సర్వీసింగ్ చేయించాలని, రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహించే పెట్రోలింగ్ వాహనాలను నిరంతరం తిరిగేలా చూడాలని వాటికి జిపిఎస్ కనెక్ట్ చేసి ప్రతిరోజు సమయానుకూలంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాయా లేవా అని చెక్ చేయాలని సూచించారు. పోలీస్ వాహన డ్రైవర్లకు వర్క్ షాప్ నిర్వహిస్తూ డ్రైవింగ్ పై సైన్ బోర్డ్స్ పై, వాటి మేకనిజం పై అవగాహన కల్పించాలని డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు పాటించాలని, డ్యూటీ లో ఉన్న డ్రైవర్ నీట్ టర్నౌట్ కలిగి ఉండాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ లు నాగేంద్రుడు, రియాజ్ హుల్ హక్, ఆర్ఎస్ఐ శివ శంకర్, పోలీసు వాహన డ్రైవర్లు మొదలగువారు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలో గల నల్లమల కొండ పై వెలసిన శ్రీశైలం ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వర స్వామిని గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే రాకను తెలుసుకున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే శ్రీ మేడిపల్లి సత్యంకు స్వాగతం పలికిఉమామహేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రత్యేక దర్శనం అనంతరం దేవాలయ సందర్శనకు విచ్చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ఆలయ విశిష్టత గురించి వివరించి స్వాగతం పలికి శాలువా ఘనంగా సన్మానించారు.

# ఎరువులు, విత్తనాల కృత్రిమ కొరత సృష్టించే డీలర్లపై కఠిన చర్యలు

## - జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్న్యూస్:** ఎరువులు, విత్తనాల కృత్రిమ కొరత సృష్టించే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసిలోని కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి దుకాణంలో డీలర్లు తప్పనిసరిగా స్టాక్ బోర్డు,అమ్మకాల వివరాలు విధిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టాక్ బోర్డ్ లో సూచించిన వివరాలకు అనుగుణంగా వారి దుకాణంలో స్టాకు ఉందో, లేదో తనిఖీ చేయాలన్నరు. విత్తన డీలర్లు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరకు అమ్మరాదని, నకిలీ విత్తనాలు అమ్మే వారిపై నిఘా ఉంచాలని, అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని సూచించారు. నిబంధనలను పాటించని డీలర్లపై తక్షణ చర్యలు తీసుకున్నప్పుడే మిగతా డీలర్లు సక్రమంగా రైతులకు విత్తనాలు, ఎరువులు విక్రయిస్తారన్నారు. జూన్ 15 వరకు ప్రతి మండలంలో వ్యవసాయ అధికారులు రోజుకు నాలుగైదు దుకాణాలు తనిఖీ చేస్తూ రైతులకు సక్రమంగా విత్తనాలు అందేలా చూడాలన్నారు. ఏమైన విత్తనాలు, ఎరువుల కొరత ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకొస్తే అవసరం మేరకు స్టాకు తెప్పించి, రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో సరఫరా అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, మండలాల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లూజుగా దొరికే విత్తనాలు కొనుగోలు చేయరాదు ఏఓ రాజేందర్ రెడ్డి



**మూసాపేట్ మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని జానంపేట క్లస్టర్ రైతు వేదికలో గురువారం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో దేవరకద్ర ఏ డి ఏ యశ్వంత్ మూసాపేట మండల ఏఓ రాజేందర్ రెడ్డి హాజరై ప్రస్తుత వానాకాలం పంటల సాగుకు అవసరమైన విత్తనాల విత్తనాలు కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వ్యవసాయశాఖ అధికారులు వివిధ గ్రామాలలో గత వారం రోజుల నుంచి అవగాహనా సధస్సు ఏర్పాటు చేయటం జరిగింది ఇందులో భాగంగా కొనుగోలు చేసేటపుడు తీసుకోవాల్సిన జాగ్రతల గురించి వివరించడం జరిగింది. అనగా వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి. లూజుగా ఉన్న విత్తనాలు కొనుగోలు చేయరాదు. కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి. విత్తన ప్యాకెట్ బిల్లును పంటకాలం పూర్తి అయ్యే వరకు భద్రంగా దాచుకోవాలి అని సూచనలు ఇవ్వటం జరిగింది. మరియు ఖరీఫ్ లో పండించే వివిధ రకాల పంటల సాగు మరియు వాటి యాజమాన్య పద్ధతులు, పచ్చిరొట్టె ఎరువుల వాడకం వాటి వలన కలిగే లాభాలు వివరించారు . ఈ కార్యక్రమంలో ఏఇఓ శివలీల, ప్రతాపరెడ్డి, నాగేష్, వేరేకురుమయ్య, చక్రాపూర్ తిరుపతయ్య, చేన్న రాయుడు, బుచ్చిరెడ్డి, వివిధ గ్రామాల రైతులు పాల్గొనటం జరిగింది

# శ్రమజీవుల సంక్షేమం కోసమే సీఐటీయూ

## - నాయకులు కిల్లె గోపాల్, ఆకుల వెంకటేష్ - ఘనంగా ఆవిర్భావ దినోత్సవం





**జడ్చర్ల మేజర్న్యూస్:** శ్రమ జీవుల హక్కుల సాధనే లక్ష్యంగా సిఐటియు ఆవిర్భవించిందని రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ అన్నారు. సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్చర్ల పట్టణం బాదేపల్లి మున్సిపల్ కార్యాలయం ముందు కేశవులు, కావేరమ్మపేటలో జంగయ్య ఎలక్ట్రిషన్ బుధవారం సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ హాజరై మాట్లాడుతూ 1970లో కలకత్తాలో కామ్రేడ్స్ బీటీ రణదిరే,జ్యోతి బస్సు, రామ్మూర్తి ఈ సిఐటియు యూనియన్ స్థాపించారని గుర్తు చేశారు. ఐక్యత,పోరాటము, అనే నినాదంతో ఏర్పడిందని, సీఐటీయూ ఏర్పడిన అప్పటినుండి ఇప్పటి వరకు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ నేటికీ పోరాడుతు కార్మికుల పక్షాన నిలబడిందని, ఇప్పటివరకు జరిగిన22 దేశవ్యాప్త సభలల్లో సీఐటీయూ కీలక పాత్ర వహించి జాతీయ కార్మికుల సంఘాలలో కార్మిక, కర్షక,రైతు, పోరాటంలో ముందుందని అన్నారు. కేంద్రం కార్మికుల చట్టాలు మార్చిందని, రాబోయే రోజుల్లో ఆ చట్టాలు కార్మికులకు నష్టపరిచే విధంగా ఉన్నాయని, ఆ చట్టాలను వ్యతిరేకించి, హక్కులను పోరాడి సాధించుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే పిఆర్సిలో కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కృష్ణ, కోశాధికారి విజయ్ కుమార్, నర్సింలు, అలివేలు, ఎస్యాదమ్మ, భీమమ్మ, సహదేవ్, మొగులమ్మ,స్వరూప, అంజమ్మ, దేవమ్మ, పాల్గొన్నారు

# హక్కుల సాధనకు ఐక్య పోరాటాలే మార్గం సిఐటియు




**పాలమూరు మేజర్ న్యూస్:** ఐక్య పోరాటాలే కార్మికుల కష్టజీవుల హక్కుల సాధనకుఐక్య పోరాటాలే మార్గమని సిఐటియు నాయకులు అన్నారు. గురువారం సిఐటియు 54వ ఆవిర్భావ వేడుకలను పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. మహబూబ్నగర్లో మున్సిపల్ కార్యాలయం, సిఐటియు జిల్లా కార్యాలయం, భూత్పూర్, హన్వాడ, గండేడ్ ,జడ్చర్ల, అడ్డాకుల మండల కేంద్రాల్లోనూ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా సిఐటియు జెండా ఆవిష్కరణ చేసి సభలు సమావేశాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ కురుమూర్తి మాట్లాడుతూ 54 సంవత్సరాల కాలంలో సిఐటియు కార్మికుల తరపున పోరాడి అనేక విజయాలు సాధించిందన్నారు. సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కే.గోపాల్ మాట్లాడుతూ దేశంలో సిఐటియు ఆవిర్భావం తర్వాతనే కార్మిక వర్గానికి బలం ఏర్పడిందన్నారు.అనేక సంఘాలను ఏకతాటిపైకి తెచ్చి అనేక ఉద్యమాలను నిర్వహించిన చరిత్ర సిఐటియు కు వుందన్నారు. రైల్వే, బిఎస్ఎన్ఎల్, ప్రభుత్వ రంగ సంస్థల్లో బొగ్గు గనుల్లో సమురు సంస్థల్లో ట్రాన్స్పోర్ట్ రంగంలో విద్యుత్తు రంగంలో బ్యాంకింగ్ రంగంలో సమ్మెలు, ప్రభుత్వ రంగాల సంరక్షణ కోసం సమ్మెలు, అనేక సమ్మెలు నిర్వహించి పాలకవర్గాలకు సవాలు విసిరిందన్నారు. కార్యక్రమంలో గోనెల రాములు, సిఐటియు నాయకులు చంద్రకాంత్, పడాల వెంకటయ్య, వెంకటయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మోహన్, కృష్ణయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ రేసులో బీరం మాధవరెడ్డి



**అచ్చంపేట మేజర్‌న్యూస్ :** మండలపరిధిలో గల శ్రీశైలం ఉత్తర ముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం ఆలయ నూతన కమిటీ చైర్మన్ ఎన్నిక రేస్ లో అచ్చంపేట మండలం పులిజాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బీరం మాధవరెడ్డి ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పరిశీలనలో ఆయన పేరు ప్రస్తావనకు వచ్చినట్లు పార్టీ వర్గాల ద్వారా సమాచారం. ఎన్నికల కోడ్ ముగియగానే పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు నామినేటెడ్ పదవులను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించడం విదితమే పార్టీ బలోపేతం కోసం ఎన్నో ఏళ్లుగా కృషి చేసిన నాయకుల పేర్లు ఎమ్మెల్యే దృష్టిలో ఉందని ఆది నుంచి వంశీకృష్ణకు చేదోడు వాదోడుగా ఉంటున్న మాధవరెడ్డికి ఈ పదవి ఆయనకే దక్కన్ ఉన్నట్లు పార్టీ ముఖ్య శ్రేణులు భావిస్తున్నారు. సమర్థవంతమైన నాయకుడు అయిన వ్యక్తికి అప్పగిస్తే ఆలయ అభివృద్ధి చెందుతుందన్నారు. మాధవరెడ్డికి చైర్మన్ పదవి అప్పగించాలన్న మండల పార్టీ నాయకులు సైతం సానుకూలంగా ఉన్నట్లు సమాచారం.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**వెల్దండ మేజర్‌న్యూస్ :** మండల సమీపంలోని కోట్ర గేటు దగ్గర ఎన్ ఎన్ఆర్ గార్డెన్‌లో1988-89 సంవత్సరం లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్-ఎస్‌సి పదవ తరగతి సి సెక్షన్ విద్యార్థులు గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చదువు చెప్పిన ఉపాధ్యాయు లు సుభాష్ సత్యనారాయణ. యాదగిరి లను శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో నరసింహ. రాఘవేందర్ గౌడ్. అనిల్ కుమార్. వెంకటయ్య. శ్రీనివాస్.దేవి లాల్ హాఫిజ్, శేఖ్ అహ్మద్. శ్రీనివాసులు. హనుమంత్ రెడ్డి. లక్ష్మణ్. సురేందర్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి. శేఖర్. ప్రసాద్. వెంకటేశ్వర్. చంద్రు నాయక్. సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చారిధామ్ యాత్రకు బయలుదేరిన ధన్వాడ శివసాములు



**ధన్వాడ మేజర్‌న్యూస్ :** హిందువులపవిత్రమైనస్థలంలుఅయినటువంటి గంగోత్రి, యమునోత్రి,కేదార్నాథ్ బద్రీనాథ్, అయోధ్య, కాశి, మొదలగు పుణ్య ప్రదేశాలకు ధన్వాడ శివ స్వాముల బృందం బయలుదేరినది. బయలుదేరిన వారిలో నిరేటి శ్రీనివాస్ నాయుడు, ములి లింటి రామచంద్రయ్య, నీరటి శివ, అవిటి శ్రీశైలం, సంధ్య బాలచందర్, పులిమామిడి రాము, గంజి బట్టల చిన్నప్ప, ఈశ్వరాల గోవిందు, రాజు, తుఫాన్ రవి, సింగారం శివ బయలుదేరారు.

## సారీ ఫంక్షన్ కు హాజరైన మాజీ జడ్పీటిసి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** హైదరాబాదులోని ఎన్.బి .ఆర్. ఫంక్షన్ హాల్ నందు మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మంద జగన్నాథం మనవరాలు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంద శ్రీనాథ్ ఏకైక కుమార్తె అనన్య సారీ ఫంక్షన్కు వడ్డేపల్లి మాజీ జడ్పీటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ గౌడ్ .మాజీ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి .రాజోలి మాజీ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ .గోపాల్. ఏకాంత. బీచుపల్లి .పాల్గొన్నారు

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### - జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ కే. సీతారామారావు



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్ :** జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను నాగర్ కర్నూల్ జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ కే. సీతారామారావు ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాల సముదాయం (ఐడిఓసీ)లోని విసి సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సన్నద్ధతపై అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. వేడుకల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తెలంగాణ అవతరణ దినోత్సవ దశాబ్ది వేడుకల్ని నాగర్ కర్నూల్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జూన్ 2వ తేదీన ఉదయం 9 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ జరుగుతుందని, ఇట్టి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జాతీయ పతాకావిష్కరణ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ చేయనున్నట్లు చెప్పారు. అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి, పతాకావిష్కరణ అనంతరం కలెక్టర్ సందేశం అనంతరం కార్యక్రమం ముగుస్తుంది అన్నారు. ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు కార్యాలయాల సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం ఉదయం 9:00 గంటలలోపే జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేయాలని చెప్పారు. మండల కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీ ల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. సమావేశంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, సిసెక్షన్ సూపరింటెండెంట్ జాకీర్ అలీ, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలు సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండాలి..

### -సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ గుర్తుకు రావాలి. -పేట ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు ప్రజలకు సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నకిలీ విత్తనాలు నాసిరకం ఎరువులు కొనరాదని, బాల కార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఉపయోగం మొదలగు పలు సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... ప్రజలు సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని లాటరీ తగిలిందని, తక్కువడ్డీకి లోన్ ఇస్తామని, గిఫ్ట్ ప్యాక్ లు వచ్చినాయి అని, తక్కువ రేట్ కి వాహనాలు దొరుకుతాయని, ఎవరైనా పై అధికారి వాట్సాప్ డీపీ పెట్టుకుని వాట్సాప్ లో మెసేజ్ చేసి డబ్బులు పంపమని అడిగితే పంపరాదు అని, మొబైల్ ఫోన్లో బ్లూ లింక్స్ ఓపెన్ చేయరాదని, ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పరాదని మొదలగు మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని అనుకోకుండా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు, కానిస్టేబుల్స్ మల్లేష్, సృజన, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాటక ప్రదర్శన వీక్షించిన మండల కాంగ్రెస్ నాయకులు





**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లిలో రాత్రి నాల్గవ రోజు(చివరి రోజు) రామాయణం నాటక ప్రదర్శన జరిగింది అట్టి ప్రదర్శనను వీక్షించిన మండల కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అందరు పాత్ర దారులు చాలా చక్కటి ప్రదర్శన ఇచ్చారు అని అక్కడకి చేరుకున్న మాకు మరియు ప్రజలకు ఎంతో నయనానందం కలిగిచ్చారని పేర్కొన్నారు. చుట్టుపక్కల గ్రామల ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి నాటక ప్రదర్శనను వీక్షించడం జరిగింది. ఇందులో ముఖ్యపాత్రులుగా రాముడు గా బాలబ్రహ్మం ,రాజేందర్, సీతాదేవిగా చిరంజీవి, లక్ష్మణునిగా నరసింహ, పరమేశు, దశరథ మారాజుగా శ్రీనివాసులు, జనక మహారాజుగా రవిశంకర్, హనుమంతునిగా డీలర్ నాగరాజు, రావణబ్రహ్మంగా కావలి శేఖర్ సంపూర్ణ రామాయణంలో ముఖ్య పాత్రలుగా పోషించడం జరిగింది. ఇట్టి నాటక ప్రదర్శనకు వనపర్తి నియోజకవర్గ ఎంఎల్ఏ తూడి మేఘా రెడ్డి గారు మరియు మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆర్థిక సహాయం అందిచడం జరిగింది. మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న మండల ఎస్సీ సెల్ ప్రదానకార్యదర్శి జే ఆశన్న గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనువాసులు మాజీ సర్పంచ్ ముత్త ఈశ్వరయ్య, కాంగ్రెస్ నాయకులు మండగిరి చిన్న గోవిందు రవి, రాజేందర్, తిరుపతయ్య, లోకేష్, యల్లస్వామి, పరుశురాం, శేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## నకిలీ విత్తనాలమ్మితే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై రాములు





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని ఫర్టిలైజర్ షాపుల్లో బుధవారం రాత్రి అచ్చంపేట వ్యవసాయ అధికారితో కలిసి ఎస్సై రాములు అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రతిషాపును తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై రాములు మాట్లాడుతూ కఠిన చర్యలు తీసుకుంటామని ఫర్టిలైజర్ షాప్ యజమానులు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు విక్రయించాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు రుజువైతే షాపు లైసెన్స్ రద్దు చేస్తామని చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి కృష్ణయ్య షాప్ యజమానులకు చెప్పారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### - అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్ అధికారులను సూచించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం అదనపు కలెక్టర్ యం. నగేష్ ఛాంబర్ లో సంబంధిత అధికారులతో ఆవిర్భావ దినోత్సవ వేడుకల సన్నద్ధత పై సమీక్ష నిర్వహించారు.అధికారులకు అప్పగించిన బాధ్యతలు నిబద్ధతతో పూర్తి చేయాలని ఏర్పాట్లలో ఎలాంటి లోటు లేకుండా చూసుకోవాలని సూచించారు.

## గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జూన్ 9 నాడు జరగబోయే గ్రూప్ 1 పరీక్షకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతూ జూన్ 9న జరగబోయే గ్రూప్ వన్ ప్రిలిమినరీ ఎగ్జామ్ సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 18 గ్రూప్ వన్ పరీక్ష కేంద్రాల ను ఏర్పాటు చేసినట్లు, 5221 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు కావలసిన కనీస సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఆబ్జెక్టివ్ ప్రశ్నలతో ఓఎంఆర్ పద్ధతిలో పరీక్ష జరగనుందని, అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి ఉదయం 9 గంటల నుంచి అనుమతిస్తామని, అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తమ వెంట తీసుకురావద్దని, బూట్లను ధరించరాదని, పాదరక్షలు మాత్రమే ధరించాలని, కోరారు. పరీక్ష కేంద్రం చుట్టూ 144 సెక్షన్ విధించనున్నట్లు తెలిపారు.

## ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

### - జిల్లాకలెక్టర్ పి.ఉదయ్ కుమార్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ నెల్లికొండ వ్యవసాయం మార్కెట్ యార్డ్‌లో జూన్4వ తేదీన జరగనున్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అల్లంపూర్, గద్వాల, వనపర్తి, కొల్లాపూర్, నాగర్ కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల ఓట్ల లెక్కింపు కేంద్రాలను రిటర్నింగ్ అధికారి జిల్లా ఎన్నికల అధికారైన కలెక్టర్ ఉదయ్ కుమార్, వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ లు పరిశీలించారు. గురువారం సాయంత్రం స్ట్రాంగ్‌రూమ్‌లు, కౌంటింగ్ ఏర్పాట్లను ఆయన చూశారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రతపై పోలీస్ అధికారులతో చర్చించారు. స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద నిరంతర నిఘా కొనసాగించాలన్నారు. ఇతరులు లోపలికి రాకుండా తనిఖీలు చేయాలని సూచించారు. నియోజకవర్గాల వారీగా కౌంటింగ్ నిర్వహించేందుకు నియోజకవర్గాల వారీగా నియోజకవర్గానికి 14 టేబుల్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటింగ్ సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట వనపర్తి, గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాల అదనపు కలెక్టర్ల పలువురు అధికారులు ఉన్నారు.

# ప్రభుత్వాలు మారిన అమ్రాబాద్ తల రాత మారడం లేదు







**అమ్రాబాద్ మేజర్ న్యూస్.** నిరుపయోగంగా ఉన్న అమ్రాబాద్ కొత్త బస్టాండు బస్టాండ్ లో బస్సులు వచ్చిపోతే బస్టాండ్ కూడా మంచి ఉపయోగం పడుతుంది జనాలకు అనుకూలంగా ప్రయాణం చేయడానికి వీలవుతుందిఅది ఏమైనా మందుబాబులకు అడ్డాగా మారింది అమ్రాబాద్ పదర ఉమ్మడి మండలంలో ఒక్కటే బస్సు స్టాండ్ ఉన్నది అమ్రాబాద్ ఊరు ముందల కతువాగు ఉంటుంది ఆ కథ వాగులో అమ్రాబాద్ లో ఉన్నటువంటి చికెన్ సెంటర్ ల వాళ్ళు అక్కడ కోళ్ల కు సంబంధించిన వేస్టేజ్ మొత్తము అక్కడ వెయ్యడంతో కుక్కలకు అంటువ్యాధులు వస్తున్నాయి అధికారులు మాత్రం దీన్ని చూసి చూడనట్టుగా ఉంటున్నారు అమ్రాబాద్ గవర్నమెంట్ హాస్పటల్ ముఖద్వారంలో దుర్వాసనతో కూడిన మురికి నీరు గుంతలు మెట్టలు గా హాస్పిటల్ కు వెళ్లాలంటేనే భయపడుతున్న ప్రజలు అక్కడ ఉన్నటువంటి సిబ్బంది డాక్టర్స్ గాని ఎవ్వరూ కాని ఎవరిని అడగడం లేదు డ్యూటీలకు వస్తున్న మా పోతున్నమా అనేదే ఒకటి తప్ప మరి ఏ విషయం కూడా పట్టించుకోవడం లేదు అమ్రాబాద్ లో ఉన్నటువంటి ప్రభుత్వ కార్యాలయాలకు ఆఫీసర్లు 11:30 కు వస్తున్నారు సాయంత్రం నాలుగు గంటల వరకు ఆఫీసులకు తాళాలు పడుతున్నాయి జంగం రెడ్డిపల్లి వెళ్లే రోడ్డులో శివాలయం రామాలయం టెంపుల్స్ ఉంటాయి ఏళ్లు గడిచిన ఆ రోడ్డు మాత్రం మారడం లేదు ఇక్కడున్నటువంటి స్పెషల్ ఆఫీసర్స్ గానీ ఆఫీసర్స్ కానీ ఆ రోడ్డు కనిపియ్యడం లేదా వాళ్లకు ఎక్కడ చూసినా మిషన్ భగీరథ లీకేజెస్ వాటర్ మోరీలపైనే నల్ల పైపులు వాటర్ కలుస్తాం జరుగుతుంది. ఒకటి రెండు పిందెలకు నీళ్లు తప్ప ఎక్కువ రావడం లేదు అమ్రాబాద్ లో ప్రధాన సమస్య డ్రైనేజ్ లేక దోమలు ఎక్కువగా ఉన్నాయి గత ప్రభుత్వము వేసిన డ్రైనేజీ పైపులు చిన్నవి కావడంతో ఇండ్లకు రిటర్న్ నీళ్ల వస్తున్నాయి అమ్రాబాద్ మెయిన్ రోడ్డు టిడిపి ప్రభుత్వంలో వేయించ

# కన్నుల పండుగగా మహా రుద్ర హెూమం





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో శ్రీ భగీరథ మహర్షి ఆలయ ప్రాంగ ణంలో గురువారం సగర భగీరథ మహా రుద్ర హెూమం సగర బంధువుల ఆధ్వర్యంలో కన్నుల పండగగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ముత్యాల హరికృష్ణ, విజయలక్ష్మి సాగర్, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం రామ్, రామ్ భూపాల్ పాల్ రెడ్డి, కౌన్సిలర్ బాలు నాయక్, బాబీ దేవ్ హాజరయ్యారు. మహా రుద్ర హెూమంలో కల్వకుర్తి పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు హాజరయ్యారు, భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలవేసి మానవాళికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు, ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు, ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులను అందజేశారు, అనంతరం భగీరథ మహర్షి మెమొంటోను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో పట్టణ, పరిసర ప్రాంతాల సగర బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## నాగర్‌కర్నూల్ నియోజకవర్గం కార్మికులందరికీ సమాన వేతనం అమలు చెయ్యాలి

### - యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఏపీ మల్లయ్య






**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి కార్మికులను పాలకవర్గాలు దోచుకుంటున్నాయని సమాన వేతనం అమలు చేయడంలో విఫలం చెందాయని కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఏపీ మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం సిఐటియు జిల్లా స్థాయి శిక్షణ తరగతులు తెలకపల్లి మండల కేంద్రంలోని యోగ బిల్డింగులు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని పెరిగిన ధరలతో వస్తున్న వేతనాలతో సంబంధం లేకుండ పోయిందని దినదిన గండంగా జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పాలకవర్గాలు వారి ప్రభుత్వ పనులు చేపించుకుంటుంది తప్ప వారి జీవన విధానంపై దృష్టి పెట్టడం లేదని అన్నారు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును కూడా అమలు చేయకపోవడం దుర్మార్గమని అన్నారు సంఘటిత అసంఘటిత రంగ కార్మికులు లక్షలాదిగా ఉన్నారని వాళ్లకు కనీసం మౌలిక సదుపాయాలు కూడా ప్రభుత్వాలు కల్పించకపోవడం శోచనీయమని అన్నారు సమస్యల పరిష్కారానికై సంఘటితంగా ఐక్య పోరాటాలు నిర్వహించడమే శరణ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి ఆంజనేయులు ఆర్ శ్రీనివాస్ జిల్లా నాయకులు పర్వతాలు ఈశ్వర్ మల్లేష్ రామయ్య అశోక్ లక్ష్మణ్ విజయ్ గౌడ్ అలివేల తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దాలి : అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్





**మక్తల్ మేజర్ న్యూస్:** పాఠశాలల ప్రారంభం నాటికి అమ్మ ఆదర్శ పాఠశాలలను తీర్చిదిద్దాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. గురువారం మక్తల్ మండలపరిధిలోని కాచ్‌వార్, వనాయకుంట గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభం నాటికి నిర్మాణపు పనులు పూర్తి చేయాలన్నారు. వర్షాకాలం వస్తున్నందున వర్షపు నీరు ఇంకుడు గుంతలలో ఇంకిపోయేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. పనులను సత్వరం పూర్తిచేసి అప్పగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఈత వనానికి నిప్పు పెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు



**వెల్దండ :** మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామ శివారులో గురువారం. వేకువజామున ఈత వనానికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో ఈత చెట్లు పూర్తిగా కాలిపోయి యాయి .చుట్టుపక్కల ఉన్న పొలంల రైతులు తమ ప్రతి పంట చెత్తతో ఈత వనంలో వేసి నిప్పు పెట్టారని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేశారు. నిప్పు అంటించిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు గౌడ కులస్తులు కోరారు.

## యువకుడికి ఉద్యోగం ఇప్పించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి జిఎంఆర్



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణా నికి చెందిన యువకుడికి ఉద్యోగం ను దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అమెరికా పర్యటనలో ఉన్న ఎమ్మె ల్యే యువకుడికి ఉద్యోగం ఇప్పిం చారు. అడ్డాకుల మండ లానికి చెందిన గోవుల బాలరాజ్ యాదవ్ మేనల్లుడు అమెరికాలో టెక్సాస్‌లో ఒక్క రెస్టారెంట్ దగ్గర ఉన్న ఎమ్మెల్యేను గుర్తుపట్టి వెంటనే వెళ్లి పరిచయం చేసుకునీ పలకరించడం జరిగింది ఎమ్మెల్యే ఆ యువకుడికి బాగున్నావా అంటూ పలకరించారు, ఏం చేస్తున్నావ్ అని అడిగారు. ఆ యువకుడు ఉద్యోగం కోసం కొంతకాలంగా ప్రయత్నిస్తున్న దొరకడం లేదని చెప్పారు. వెంటనే ఎమ్మెల్యే జిఎంఆర్ స్పందించి, అక్కడే ఉన్న తన మిత్రులతో ఈ విషయం చెప్పగా వారు వారి సొంత ఆఫీసులో శుక్రవారం ఉద్యోగంలో జాయిన్ కావాలన్నారు. ఈ విషయం తెలుసుకున్న యువకుడి అక్క, బావ సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే జిఎంఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు

## త్రాగునీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామ బీసీ కాలనీలో ఎంతో కాలంగా గ్రామ ప్రజలు నీటి సమస్య ఎదుర్కొంటున్నారు. మండల అధ్యక్షులు రవి కిరణ్ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ గ్రామంలో రెండు బోర్లు హైస్కూల్ వెనకాల, పోచమ్మ గుడి వెనకాల బోర్లు వేయించి నీటి సమస్య తీర్చారు. గ్రామంలో నీటి సమస్య తీరడంతో ఎమ్మెల్యే మేఘారెడ్డికి గ్రామ కాంగ్రెస్ కమిటీకి గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## దేవరాజుని శాలువాతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ బిఆర్ తిమ్మన్న



**గద్వాల మేజర్ న్యూస్:** బేడ బుడగ జంగాల రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనటువంటి గద్వాల తాలూకా కాంగ్రెస్ పార్టీ నా యకులు దేవరాజు కి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ బిఆర్ తిమ్మన్న ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించడం జరిగింది. దేవరాజు మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైనార్టీ తాలూకా అబ్జర్వర్ ఎస్కే రఫీ యూత్ నాయకులు జంసేడు రవి యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొద్దుల కుంట రామునాయుడు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు చేయండి

**- వ్యవసాయ, పోలీసుశాఖ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ బృందాల ఏర్పాట్లు**

**- టాస్క్‌ఫోర్స్ బృందాలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలి - జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్**






**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లాలో వానాకాలం సాగు సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో నకిలీ విత్తన వ్యాపారంపై అధికారులు పటిష్ట నిఘా పెట్టాలని జిల్లాకలెక్టర్ పి.ఉదయ్ కుమార్ వ్యవసాయ, పోలీస్ అధికారులతో కూడిన టాస్క్ ఫోర్స్ బృందాలను ఆదేశించారు. గురువారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అధ్యక్షతన వ్యవసాయ పోలీస్ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ బృందాల అధికారులతో నకిలీ విత్తనాలు, ఎరువులపై తీసుకోవలసిన చర్యలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం సీజన్‌లో జిల్లాలో 4.59 లక్షల ఎకరాల్లో రైతులు వివిధ పంటలు సాగుచేస్తారని, జిల్లాలో అత్యధికంగా 2,73720 ఎకరాల్లో పత్తి సాగు, 1,40082 ఎకరాల్లో వరి సాగు, 45,237 ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరుగుతుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 663 విత్తన విక్రయ కేంద్రాలు ఉన్నాయన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలను అరికట్టడానికి జిల్లాలో మండలానికి ఒక్కో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. పోలీసు, వ్యవసాయశాఖ సంయుక్తాధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ సభ్యులు జిల్లాలోని ప్రాంతాల్లో పర్యటించి సోదాలు నిర్వహించాలన్నారు. రోహిణి కార్తెలో రైతులు దుక్కులు దున్నడం వంటి పనులు చేస్తూ సాగుకు సిద్ధమవుతున్న తరుణంలో ఇదే అదునుగా భావించి విక్రయదారులు నకిలీ, నాసిరకం విత్తనాలు రైతులకు అంటగట్టే ప్రయత్నం చేస్తారని, దీంతో అధికారులు నకిలీలపై ప్రత్యేక నజర్ పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వానాకాలంలో జిల్లాలో రైతులు పత్తి, మొక్కజొన్న, వరి పంటలను అధికంగా సాగు చేస్తుంటారు. ఇదే సమయంలో అనుమతి లేని విత్తనాలు, బీటీ-3 విత్తనాలు, నకిలీ విత్తనాలను వ్యాపారులు మార్కెటింగ్ చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటారన్నారు. నకిలీ విత్తనాలు వల్ల దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం పొంచి ఉందని, దీనిని అరికట్టేందుకు టాస్క్‌ఫోర్స్ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ, పోలీసుశాఖ అధికారులు, సీడ్ సర్టిఫయింగ్ ధ్రువపత్రాలను అధికారులు ఎరువులు, విత్తనాల దుకాణాల్లో విత్తనాలు, పురుగు మందుల స్టాకు క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. రోజువారి విక్రయాలను తనిఖీ చేయాలన్నారు. దుకాణాలకు సంబంధించి లైసెన్సులు, విత్తనాల స్టాక్ జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. విత్తనాలు, ఫర్టిలైజర్ మందుల విక్రయానికి సంబంధించిన రశీదు పుస్తకాలను తనిఖీ చేస్తు గ్రామాల్లో ఏఈవోలు పర్యటించి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. నకిలీల బారిన పడకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. లైసెన్సులు పొందిన డీలర్ల నుంచే విత్తనాలు, ఎరువులు, పురుగుల మందు కొనుగోలు చేయాలని, డీలర్ల సంతకంతో కూడిన రశీదు తీసుకోవాలని రైతులకు సూచించారు. కొనుగోలు చేసిన తేదీ, విత్తనాల రకం, పరిమాణం, ధర, లాట్ నంబర్ తదితర వివరాలు పూర్తిస్థాయిలో నమోదు చేయించుకుని సరిచూసుకోవాలన్నారు. రంగురంగు ప్యాకెట్లను చూసి మోసపోవద్దని, కంపెనీ విశ్వసనీయత, విత్తనాల నాణ్యత, మొలక శాతం వివరాలను పరిశీలించుకోవాలని, విత్తనాలు కొనుగోలు చేసి సాగుచేసిన తదుపరి ఖాళీ విత్తనాల సంచులను పంట చేతికొచ్చే చివరిదశ వరకు జాగ్రత్తగా భద్రపరచాలని సూచిస్తున్నారు. సీజన్ ప్రారంభం అవుతుండడంతో కొందరు బిల్లులు లేకుండా తక్కువ ధరలకు విత్తనాలు అమ్ముతుంటారని, వారిపై వ్యవసాయ, పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే. సీతారామారావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎం చంద్రశేఖర్, డీఎస్పీ శ్రీనివాసులు, వ్యవసాయ పోలీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తిరుపతయ్య





**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెద్దపాడు గ్రామంలో సవారమ్మ అవ్వ ఊర్ల దేవతల జాతర సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తిరుపతయ్య ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయ కార్యక్రమం అనంతరం తిరుపతయ్య మాట్లాడుతూ ఓటమి గెలుపును సమానంగా భావించి, గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో క్రీడా రంగంలో నైపుణ్యం సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు గౌరవ మర్యాదలు తీసుకుని రావాలని క్రీడాకారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మ వేంకటేశ్వర రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఎల్లప్ప, డి.ఆర్, శ్రీధర్,నిర్వహకులు తోట రాముడు, చింతరేవుల సురేష్, చిన్నపాడు ఆంజనేయులు, సంగాల రామకృష్ణ, పెదొడ్డి రామకృష్ణా, కొండపల్లి ఈశ్వర్, శివరాజు, జమ్మిచేడు ఆనంద్, చింతకుంట గోవింద్, గంజి రాము తదితరులు ఉన్నారు.

# గ్రామీణ వైద్య సేవకులు పరిదినీ మించి చికిత్సలు చేయవద్దు

**- ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఏ.కే .శ్రవణ్ కుమార్**





**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు తమ పరిధిని మించి చికిత్సలు చేయవద్దనీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఏకే శ్రవణ్ కుమార్ తెలిపారు గురువారం మండల స్థాయి విజ్ఞాన సదస్సు అత్యవసర సమావేశము నిర్వహించడం జరిగింది గ్రామీణ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలందిస్తున్నటువంటి గ్రామీణ వైద్యుల సేవకులపై జరుగుతున్నటువంటి తనిఖీలపై గ్రామీణ వైద్యులు చేయాల్సిన విధివిధానాలు కార్యచరణ పై ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఏ.కే శ్రవణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డిఎంహెచ్ఓ ఆదేశాల ప్రకారం గ్రామీణ వైద్య సేవకులు వారి పరిధిని మించి చికిత్సలు చేయొద్దని ప్రథమ చికిత్స వరకే చేసి దగ్గరలో ఉండే ప్రభుత్వ ఆసుపత్రికి గాని నిపుణులైన డాక్టర్ దగ్గర పంపాలని కోరడమైనది ఎవరో ఒకరు తప్పు చేయడం వల్ల గ్రామీణ వైద్యులందరికీ సమస్యలు వస్తాయని ఐక్యమత్యంతో ఉంటే మన సమస్యలు తొందరగా పరిష్కారం అవుతాయని తెలియజేశారు ఈ కార్యక్రమానికి శాన్వి ఆస్పత్రి డాక్టర్ వాసు చైతన్య పాల్గొని సీజన్ వ్యాధులపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి తహేరు పాష జిల్లా కోశాధికారి సత్యనారాయణ సి సి కుంట మండల అధ్యక్షులు ఉస్మాన్ ఉపాధ్యక్షులు బాలచంద్రయ్య కార్యదర్శి బ్రహ్మయ్య తిరుపతయ్య నాగేశ్వర్ భానుమూర్తి రాము మరియు కార్యవర్గ సభ్యులు గ్రామీణ వైద్య సేవకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందించాలి

## - అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు భగవంతు




**మక్తల్ మేజర్ న్యూస్ :** 2024 ఖరీఫ్ సీజన్ కు అవసరమైన నాణ్యమైన విత్తనాలు ఎరువులు యాభై శాతం సబ్సిడీపై ప్రభుత్వం సరఫరా చేయాలని మక్తల్ మండల కేంద్రంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో తాహసిల్దార్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు భగవంతు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన రైతులు తమ పొలాలు చదును చేసి విత్తనాలు వేసుకున్నటకు సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు వ్యవసాయ పరికరాలపై 50% సబ్సిడీ ఇవ్వాలని దళిత గిరిజన సన్న కారు రైతులకు ఉచితంగా ఇవ్వాలని పచ్చరొట్టె విత్తనాలకు సంబంధించి జీలుగా జనుము విత్తనాలను రైతులకు సరిపడా పంపిణీ జరగడం లేదుఅని అన్నారు. వాటిని వెంటనే సమకూర్చాలని పంటల బీమా అమలు చేస్తూ దానికి అవసరమైన ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలని పంటల నష్టాన్ని గ్రామ యూనిట్లుగా పంట నష్టాన్ని పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలని రెండు లక్షల రుణమాఫీ కుటుంబం యూనిట్ గా తీసుకునే విధంగా ప్రచారం జరుగుతుంది అలా కాకుండా గత వైఎస్ ప్రభుత్వం మాదిరిగా రైతు యూనిట్ గా తీసుకొని ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేసి కొత్త రుణాలని రైతులకు అందించాలి రైతులు పండించిన సన్న దొడ్డు రకం వడ్లకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలి అని అన్నారు.స్వామినాథన్ సిఫారసులకు అనుగుణంగా రైతులు పండించిన పంటలకు పెట్టుబడిపై యాభై శాతం కలిపి ధరలు నిర్ణయించి మద్దతు ధరలు గ్యారెంటీ చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్.అఖిల భారత ప్రగతిశీలరైతు సంఘం మండల కార్యదర్శి పంచదేవ్ పాడు రాజు రైతు సంఘం నాయకుడు గోపాల్ భీమన్న ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు కుటుంబ సభ్యులును పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో వయస్సున్న మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న బండ్ల చంద్రశేఖర్ రెడ్డి అక్కడికి వెళ్ళి పూలమాల వేసి కుటుంబ సభ్యులును ఓదార్చారు వీరి వెంట ధరూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజారెడ్డి. జాకీర్. ర్యాలంపాడు నరేందర్ రెడ్డి. దేవన్న. మరియు ధరూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు వున్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పట్టణంలో 19 వ వార్డు గాంధీనగర్ కు చెందిన ఆవుల చంద్రయ్య మృతి చెందాడు. స్థానిక కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ , కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ , మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, జయనంద్, తిరుపతయ్య, రవి యాదవ్ ,గోపి, కృష్ణ సాగ,ర్ శశాంక్ సాగర్ లు ఆవుల చంద్రయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు.

# ప్రభుత్వం రాజముద్రాలు మార్చడం కాదు అభివృద్ధి ముఖ్యం

## - తెలంగాణ ఉద్యమకారుడు రుద్రసముద్రం రామలింగం



**మక్తల్ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలైనా ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు కాలేదు ఆరు గ్యారంటీల పేరు మీద అధికారంలోకి వచ్చి ఇంత వరకు అతి లేదు గతి లేదు పేద ప్రజల కోసం పనిచేసే నాయకుడు కావాలి కానీ పేర్లు మార్చే నాయకుడు మాకు అవసరం లేదని ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన రామలింగం ప్రజల దృష్టి మరాల్చడం కోసమే ఈ తథంగానే ముందలేసుకున్న రేవంత్ రెడ్డి మీకు చేతనైతే నీ ప్రభుత్వం చెప్పిన ఆరు హామీలను వెంటనే ప్రారంభించి మన జిల్లాలో పేద ప్రజలకు అమలు అయ్యేలా చూడాలని ప్రభుత్వాలు వచ్చినప్పుడల్లా రాజముద్రలు మార్చే విధానం సరైన పద్ధతి కాదని రామలింగం తీవ్రంగా ఖండించారు రాజాముద్ర ఏ లక్ష్యంతో ఉందో ఆ లక్ష్యం నెరవేరడానికి ప్రభుత్వాలు పనిచేయాలి తప్ప మొన్నటికి మొన్న టియస్‌గా ఉన్న దాన్ని టీజీ గా మార్చారు వీటివల్ల పేద ప్రజలకు నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు ప్రజలకు ఎలాంటి లాభం లేదని ముందు అభివృద్ధి వైపు దృష్టి సాధించాలని రామలింగం అన్నారు. కాంగ్రెస్ నిజస్వరూపం తెలంగాణ ప్రజలకు తెలిసిపోయిందని అన్నారు పేద ప్రజలకు ఇచ్చిన రైతు రుణమాఫీ పెన్షన్ పెంచి కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇచ్చి కరెంటు బిల్లులు తగ్గించి గ్యాస్ సిలిండర్ పేద ప్రజలకు అందేలా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అందులో అందరి అభిప్రాయాలను తీసుకొని నిర్ణయించడం మంచి వైఖరి అని. రాజముద్రను ముందల పెట్టుకొని రాజస్థానం అంటే ముఖ్యమంత్రి స్థానంలో ఉండే రేవంత్ రెడ్డి ఇలా టైంపాస్ పనులు చేయడం మంచిది కాదని రాజముద్ర కోసం అఖిలపక్ష కమిటీ వేసి వ్యవహరించాలని తెలంగాణ ఉద్యమకారుడు రుద్ర సముద్రం రామలింగం అన్నారు

# గ్రూప్ 1 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలి

## - అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జూన్, 9న జరిగే గ్రూప్– 1 ప్రిలిమినరీ పరీక్షను వనపర్తి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు.గురువారం ఉదయం ఐ.డి. ఒ.సి కాన్ఫరెన్స్ హాల్లో గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ సన్నద్ధత పై అధికారులతో వెబ్ ఎక్స్ మీటింగ్ నిర్వహించారు. వనపర్తి జిల్లాలో 4843 మంది అభ్యర్థులు గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష రాయనున్నారు. ఇందుకు 17 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ టీవీ కెమెరాలు పెట్టాలని సూచించారు. 144 సెక్షన్ అమలు, జిరాక్స్ కేంద్రాల మూసివేత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అభ్యర్థులు ఉదయం 10 గంటల లోపు పరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలని ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన అనుమతించడం జరగదన్నారు. ఉదయం 9.30 నుండి బయో మెట్రిక్ హాజరు తీసుకోవడం జరుగుతుందని అభ్యర్థులు ప్రతి ఒక్కరూ బయోమెట్రిక్ హాజరు నమోదు చేసుకోవాలని తెలిపారు. బయోమెట్రిక్ హాజరు కాని విద్యార్థుల ఓ.యం.ఆర్ షీట్ పరిగణనలోకి తీసుకోబడవని తెలియజేశారు.పరీక్ష రోజున పరీక్షా కేంద్రం ఎక్కడుందో తెలియక హడావిడి పడకుండా అభ్యర్థులు ఒక రోజు ముందుగానే తమ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరిశిలించుకోవాలని తెలియజేశారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాన్ని చేరుకునే విధంగా ఉదయం 8 నుండి 9.30 వరకు ఆర్టీసీ బస్సులు రూట్ వారీగా నడపాలని ఆదేశించారు. అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ పరికరాలు వెంట తీసుకురావడానికి అనుమతి లేదని, సెల్ ఫోన్, గడియారం, ఆభరణాలు, పరీక్ష ప్యాడ్, లూజ్ పేపర్లు, బ్యాగ్, లాగార్థం బుక్, చార్ట్ వంటి ఎలాంటి పరికరాలు పరీక్ష కేంద్రంలో అనుమతించబడదని తెలియజేశారు. అభ్యర్థులు బూట్లు కాకుండా చెప్పులు వేసుకొని రావాల్సి ఉంటుందని పకడ్బందీగా చెక్ చేయడానికి పోలీస్ సిబ్బంది తో పాటు ఇతర సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు.ఒక రోజు ముందుగానే పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తాగు నీరు, ప్రథమ చికిత్స కిట్లు అన్ని పరీక్షా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రం వివరాలు లేదా విద్యార్థుల సందేహాలు, సమస్యలు పరిష్కరించేందుకు జూన్ 8,9 తేదీల్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హెల్ప్ డెస్క్ నెంబరు 08545–233525 కు ఫోన్ చేసి సమాచారం తీసుకోవచ్చని తెలిపారు. పోలీస్ నోడల్ అధికారి డిఎస్పీ కృష్ణ కిషోర్, రీజినల్ కోర్డినేటర్ కే. చంద్రశేఖర్, తహసిల్దార్ కిషన్ నాయక్ వెబ్ ఎక్స్ ద్వారా ఇతర జిల్లా అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాటతో బడి బయట పిల్లలంతా బడిలో నమోదు కావాలి : జిల్లా కలెక్టర్

## - అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జూన్ 3 నుండి జూన్ 19వ తేదీ వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించి, బడి బయట పిల్లలను గుర్తించి బడిలో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టరేట్ సముదాయంలో జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యా ప్రమాణాలు అమలు, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతుల పనుల పురోగతి, పాఠశాల తెరిసేలోపు విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు తయారు చేసి అందివ్వటం, బడిబాట కార్యక్రమం నిర్వహణ, సంబంధిత విషయాలపై పలు జిల్లా కలెక్టర్ పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని లక్ష్యంతో అధికారులు సంసిద్ధంగా ఉండాలని ప్రతి విద్యార్థి పాఠశాలల్లో ఉండాలి, వారికి విద్య అందాలి, అనే దృఢ సంకల్పంతో అంకుటిత దీక్షతో విద్యాశాఖ పనిచేయాలని చెప్పారు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, సరఫరా విధానాన్ని విద్యాశాఖ అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఏకరూప దుస్తులు త్వరితగతిన మహిళా సంఘాల ద్వారా రోజుకు 5000 ఏకరూప దుస్తులు సిద్ధమవుతున్నాయని, నిర్దేశిత గడువు తేదీలోగా సిద్దంగా ఉంచుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మత్తుల పనులు మండల వారీగా పురోగతిని అడిగి తెలుసుకున్నారు. బడిబాట కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించడానికి మూడు కేటగిరీలు వారీగా విద్యార్థిని విద్యార్థులను గుర్తించాలని బడులు తెరిచే సమయానికి అంతా సిద్ధం చేసుకోవాలని పలు సూచన చేశారు. ముఖ్యంగా అంగన్వాడీల నుండి ప్రాథమిక పాఠశాలలకు, ప్రాథమిక పాఠశాలల నుండి ఉన్నత పాఠశాలలకు విద్యార్థులు నమోదు అయ్యేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతి పనులను క్షేత్రస్థాయిలో యంఈఓలు హామీ సందర్శించి పూర్తయ్యేలా చర్యలు చేపట్టామని ఈ విద్యా సంవత్సరం చేపట్టబోయే విధివిధానాలపై చర్చించి బడిబాట కార్యక్రమం నిర్వహణపై పలు సూచనలు సలహాలు అందించడం జరిగింది. విద్యా విధానాలను ప్రతిరోజు చేపట్టబోయే కార్యక్రమాలను వాట్సాప్ గ్రూప్ లో పొందుపరచాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామారావు, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, వివిధ శాఖల సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల కొరత లేదు : జిల్లా కలెక్టర్ జి రవి నాయక్



**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** రైతులు విత్తనాల గురించి ఎటువంటి ఆందోళన చెందవద్దని,జిల్లాలో సరిపడ విత్తనాలు అందుబాటు లో ఉన్నాయని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు.గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుంచి రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు తో కలిసి విత్తనాల లభ్యత,నకిలీ విత్తనాలు అరి కట్టుట పై పోలీస్,రెవెన్యూ,వ్యవసాయ అధికారులతో వెబెక్స్ సమావేశం నిర్వహించి అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. జిల్లా లో 22 అగ్రో రైతు సేవా కేంద్రాలు,13 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు జీలుగ,జనుము,పిల్లి పెసర విత్తనాలు తగినన్ని అందుబాటులో ఉన్నాయని తెలిపారు.లైసెన్స్ ఔట్ లెట్ ల ద్వారా పత్తి విత్తనాలు ప్యాకెట్ లు అందు బాటు లో ఉన్నట్లు తెలిపారు. రైతులు బి.టి.కాటన్ ప్యాకెట్ ఏ కంపెనీ బ్రాండ్ తీసుకున్నా దిగుబడి ఒకే విధంగా వుంటుందని,రైతుల సాగు యాజమాన్య పద్ధతులు ఆధారంగా దిగుబడి ఉంటుందని అన్నారు. నకిలీ విత్తనాలు అరికట్టు టకు పోలీస్,రెవెన్యూ,వ్యవసాయ అధికారులతో మండల,జిల్లా స్థాయి లో టీమ్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విత్తన ఔట్ లెట్ లు లలో టీమ్ లు తనిఖీ లు నిర్వహిస్తాయని అన్నారు.ఎటువంటి సమాచారం వచ్చినా టీమ్ లు వెంటనే స్పందించి నకిలీ విత్తనాలు విక్రయం చేస్తే చర్యలు తీసుకుంటాయని అన్నారు. అధికారులు నకిలీ విత్తనాల నియంత్రణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశం లో అదనపు ఎస్.పి.రాములు జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు,జిల్లా సహకార అధికారి పద్మ,అర్.డి. ఓ.నవీన్ తదితరులు అన్నారు. భూత్పూర్ ట్యాగ్ విత్తన విక్రయ దుకాణం తనిఖీ భూత్పూర్ ట్యాగ్ విత్తన విక్రయ దుకాణం ను జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ గురువారం తనిఖీ చేశారు.బిల్స్,స్టాక్ రిజిష్టర్,రైతుల రిజిష్టర్ ను కలెక్టర్ పరిశీలించారు.విత్తనాల స్టాక్ ,రకాల గురించి తెలుసుకున్నారు.సుదివ్య విత్తనాల ప్రాసెసింగ్ యూనిట్ పరిశీలించి సీడ్ ప్రాసెసింగ్,ప్యాకింగ్ గురించి తెలుసున్నారు.జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు,వ్యవసాయ శాఖ ఏ.డి. యశ్వంత రావు,వ్యవసాయ శాఖ అధికారి మురళీధర్,ప్రాసెసింగ్ యూనిట్ ఎం.డి.సుదర్శన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పీయూ స్ట్రాంగ్ రూమ్ తనిఖీ చేసిన ఎస్పీ హర్ష వర్ధన్



**పాలమూరు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ అవరణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ లు భద్రపరచిన స్టాంగ్రూమ్ ను ఎస్పీ హర్ష వర్ధన్ గురువారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో అధికారులందరూ భద్రతపై చాలా నిఘా పెట్టాలని, ఎప్పటి కప్పుడు 24/7 మూడంచెల భద్రతా చర్యలు చేపెట్టాలని సూచించారు. సీసీ కెమెరా అబ్జర్వేషన్ సక్రమంగా వుండేలా అధికారులకు ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ చిత్తరంజన్, అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీసీఆర్బీడీ ఎస్పీ రమణా రెడ్డి, డిటిసి డిఎస్పి నర్సిహములు నారాయణపేట డీ ఎస్పీలు తనిఖీ చేసిన వారిలో ఉన్నారు.

## నాణ్యతమైన విత్తనాలు ఉత్పత్తి చేయాలి - జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్న్యూస్:** రైతులకు నష్టం జరగకుండా మంచి నాణ్యతమైన విత్తనాలు ఉత్పత్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ విత్తన ఉత్పత్తిదారులకు ఆదేశించారు. గురువారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు విత్తన ఉత్పత్తి దారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ, రైతులకు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా విత్తన ఉత్పత్తిదారులు రైతులకు మేలు జరిగేలా మంచి విత్తనాలు అందజేయలన్నారు. జిల్లాలో పంటలకు అవసరమైన అనుకూల వాతావరణం ఉన్నందున రైతులకు అహగాహన కల్పించి మంచి రకం విత్తనాలు అందజేయలన్నారు. నాసిరకం విత్తనాలు ఇవ్వరాదన్నారు. పంపిణీ అనంతరం రైతులకు అహగాహన కల్పించాలన్నారు. ఎస్.ఓ.పి ఉల్లంగిస్తే చట్టపరంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో డిమాండ్కు అనుగుణంగా మంచి విత్తనాలు పంపిణి చేయాలన్నారు. రైతులు నష్టపోకుండా కంపెనిలు మంచి విత్తనాలు అందజేయాలని, జిల్లా యంత్రాంగం కంపెనీలకు పూర్తి సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వెంకటలక్ష్మి, విత్తన ఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

## డిఆర్డిఎ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**నారాయణపేటటౌన్ మేజర్న్యూస్:** జిల్లా కేంద్రం సమీపంలోని డిఆర్డిఎ కార్యాలయాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించారు. అనంతరం పక్కనే ఉన్న స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లో కొనసాగుతున్న స్కూల్ యూనిఫాం స్టిచింగ్ను చూశారు. అంతకుముందు పట్టణంలోని ఐదో వార్డులో గల కమ్యూనిటీ భవనంలోనూ పట్టణ మహిళా సంఘం సభ్యులు కుడుతున్న స్కూల్ యూనిఫాం లను ఆయన పరిశీలించారు. ఆయా కేంద్రాలలో కొనసాగుతున్న యూనిఫామ్ల స్టిచ్చింగ్ను వేగవంతం చేయాలని సూచించారు. పాఠశాలలు పునః ప్రారంభం అయ్యే నాటికి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా యూనిఫాంలు అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ రాజేశ్వరి, అడిషనల్ డిఆర్డిఏ అంజయ్య, మున్సిపల్ కమిషనర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో అక్రమ వెంచర్లు....

# అడ్డుకట్ట వేసేదెవరు...!

- అక్రమ వెంచర్లకు జీవం పోస్తున్న అధికారులు....? - పట్టించుకోని ఉన్నతాధికారులు

- యదేచ్ఛగా రియల్ మాఫియా ఆగడాలు - ఇది ఇలానే కొనసాగితే ప్రభుత్వ ఆదాయానికి భారీగా నష్టం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** హైదరాబాద్ కు కూత పెట్టు దూరంలో ఉన్న కల్వకుర్తి ప్రాంతం రియల్ వ్యాపారానికి అనువైన స్థలంగా చెప్పవచ్చు. ఇది అదునుగా భావించిన కొందరు రియల్ వ్యాపారులు అధికారుల అండదండలతో గత ప్రభుత్వంలో అక్రమ వెంచర్లకు తెరలేపి అమాయక ప్రజలను మోసం చేసి సొమ్ము చేసుకున్నారు. ఇంత తతంగం అధికారుల కనుసన్నల్లోనే జరిగాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి, అక్రమ వెంచర్లకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులే అండగా ఉండి జీవం పోయడం కల్వకుర్తిలో చర్చనీయంగా మారింది, ఈ అక్రమ వెంచర్ల బాగోతం సూర్య దిన పత్రిక బట్టబయలు అయినప్పటికీ అధికారులు ఆ వెంచర్లను కప్పి పుచ్చడం పట్ల బహిరంగంగానే ప్రజల విమర్శిస్తున్నారు, రియల్ మాఫియా ఆగడాలకు అధికారులు అడ్డుకట్ట వేస్తారా లేదా ఆజ్యం పోస్తారా అన్న చర్చ కల్వకుర్తి పట్టణంలో జోరుగా సాగుతుంది, అక్రమ వెంచర్లపై ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్ సర్వేనెంబర్ 54/ఏ లో 14 వందల గజాల మున్సిపాలిటీకి చెందిన స్థలాన్ని ఓ కౌన్సిలర్ భర్త యదేచ్ఛగా ఆక్రమించుకున్న ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు, నామ్ కె వాస్తిగా పరిశీలనకే పరిమితమైన మున్సిపల్ అధికారుల తీరు పట్ల ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు, గత మూడు నెలల నుండి ఆ వెంచర్ ను సర్వే చేయించాలి, హద్దు రాళ్లను గుర్తించాలి, అంటున్నారే తప్ప ఇప్పటివరకు హద్దు రాళ్ల ను గుర్తించడం గానీ, మున్సిపల్ స్థలాన్ని గుర్తించడం గాని చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం, ఇంత బహిరంగంగానే అక్రమార్కులకు అధికారులు అండగా ఉండడం పట్ల ఆంతర్యం ఏమిటనే చర్చ జరుగుతుంది, ఈ సమస్య పరిష్కారం కావాలంటే ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు, కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని అక్రమ వెంచర్లను వెలికి తీసి ప్రభుత్వానికి ఆదాయం పెంచుతామన్న మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, టౌన్ ప్లానర్ విజయ్ కుమార్ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం అదేవిధంగా మండల పరిధిలోని తాండ్ర శివారులో గల సర్వేనెంబర్ 342, 343, 344, 345, 346 సింగపూర్ పేరిట ఏర్పాటు చేసిన వెంచర్ గత మూడు నెలల నుండి ఎంపీ ఓ దేవేందర్, పంచాయతీ కార్యదర్శి మల్లేష్ ఆ వెంచర్ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారి చేస్తుందని చెప్పవచ్చు, అదే వెంచర్ లో బై నెంబర్ల తో ప్లాట్లను ఏర్పాటు చేసి అక్రమార్కులు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని విషయం తెలిసింది, ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికీ ఇప్పటివరకు ఆ వెంచర్ బాగోతం తేల్చకపోవడం పరోక్షంగా అధికారులే సహకరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కురుమిద్ద శివారులో గల సింగపూర్ టౌన్షిప్ పేరిట సర్వేనెంబర్ 33, 34, 35, 36, 37లో 100 ఎకరాల్లో ఏర్పాటు చేసిన వెంచర్లలో అనేక అక్రమాలు జరిగాయని అధికారులకు తెలిసినప్పటికీ ఇప్పటివరకు ఆ వెంచర్ పై తొంగి చూడకపోవడం అధికారుల అండ మెండుగా ఉందని తెలుస్తుంది, జీపి ఇవ్వాల్సిన స్థలాన్ని కూడా కబ్జా చేస్తే అధికారులకు పట్టింపు లేకుండా పోయిందని చెప్పవచ్చు, ఆ వెంచర్ పై పున: పరిశీలన చేసి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అదే శివారులో గల 25, 26, 27 గల సర్వేనెంబర్ లో 30 ఎకరాల్లో ఏర్పాటు చేసిన సింగపూర్ వెంచర్ ను అక్రమ వెంచర్ అని గతం లోనే అధికారులు తేల్చి చెప్పినప్పటికీ ఆ వెంచర్ పై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు, గతంలోనే ప్లాట్ల రాళ్ళను తొలగించిన విషయం అందరికీ తెలిసిందే, అక్రమ రియల్ వ్యాపారులు ప్లాట్ల రాళ్లను యదేచ్ఛగా మళ్లీ నాటి స్కీమ్ ద్వారా విక్రయించారు, గత రెండు నెలల క్రితం డి ఎల్ పి ఓ శ్యాంసుందర్, ఎంపీ ఓ దేవేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి తో కలిసి వెంచర్ ను పరిశీలించారు, అక్రమ వెంచర్లు తమ దృష్టికి వస్తే వెంటనే చర్యలు తీసుకొని ప్లాట్ల రాళ్లను తొలగిస్తానని, అందులో ప్లాట్లు కొనుగోలు చేయొద్దని సూచిక బోర్డు ఏర్పాటు చేస్తానని డిఎల్పిఓ శ్యాంసుందర్ గతంలో ప్రకటనలు చేసినప్పటికీ ఇప్పటివరకు ప్రకటనలు గానే మిగిలాయి తప్ప ఎలాంటి చర్యలు తీసుకుపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది, అందులో ఎంతోమంది అమాయక ప్రజలు స్కీం ద్వారా ప్లాట్లను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం అందరికీ తెలిసిందే, ఇంత తతంగం జరుగుతున్న అక్రమాలకు పాల్పడే రియల్ వ్యాపారులకే అధికారులు సహకరిస్తూ జీవం పోస్తూన్నారనే చర్చ కల్వకుర్తిలో జోరుగా సాగుతుంది, ఇంత బహిరంగంగానే అక్రమార్కులకు అధికారులు సహకరిస్తే ప్రభుత్వ ఆస్తులు ఎవరు కాపాడుతారనే చర్చ జరుగుతుంది, అదేవిధంగా జయప్రకాష్ నగర్ తండాలో సర్వేనెంబర్ 340, 341లో ఏర్పాటు చేసిన డిటిసిపి వెంచర్ లో నక్షబాట ఉందని కల్వకుర్తి తాహసిల్దార్ ఇబ్రహీం దృష్టికి విషయం చేరినప్పటికీ ఇప్పటివరకు ఆ వెంచర్ నక్షబాటను గుర్తించకపోవడం శోచనీయం... ఈ అక్రమ వెంచర్లపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పాఠశాలల్లో మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేనాటికి పాఠశాలల్లో మౌలిక వసతులు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ఆదేశించారు. గురువారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని శ్రీపురం గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశిలిలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన మరమ్మతు పనులు, మౌలిక సదుపాయాలు వేగవంతంగా పూర్తి చేయడమే కాకుండ నాణ్యతతో కూడిన పనులు జరగాలని ఆదేశించారు. తాగునీటి వసతి, వంట గది, మరుగుదొడ్లు సహా చిన్న చిన్న మరమ్మతు పనులు పూర్తి చేయాలని సూచించారు. స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర్ల శెట్టి, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్కర్నూల్ జిల్లా : నాగర్కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పెదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456,
9440126456